# 10th CLASS MARCH – 2020
# TELUGU – II

Time : 2.45 Hours] [Max. Marks : 50

విద్యార్థులకు సూచనలు :

1. విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువు కోవడానికి 15ని.లు సమయం ఇవ్వాలి.
2. విద్యార్థి విభాగం - అ (పార్ట్-ఎ) సంబంధించిన జవాబులు నిర్ధేశించిన సమాధాన పత్రంలో రాయాలి. విభాగం ఆ(పార్ట్-బి) కి సంబంధించిన జవాబులు అదే ప్రశ్నా పత్రంలో రాసి, విభాగం అ(పార్ట్-ఎ) సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
3. విభాగం ఆ(పార్ట్-బి) కి సంబంధించిన జవాబులు విభాగం -అ (పార్ట్-ఎ) సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

## I. అవగాహన - ప్రతిస్పందన : (16 మార్కులు)

**1) రామాయణంలోని ఒక కాండ నుండి కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** 4 × 1 = 4 మా

అ) శ్రీ రాముడు రావణుణ్ణి సంహరించి తనను తీసుకుపోవడమే ఆయన స్థాయికి తగినదన్నది.

ఆ) సీతాదేవికి వినబడేటట్లు రామకథను వర్ణించాడు.

ఇ) హనుమంతుడు శ్రీరాముడి రూపగుణాలను వివరించాడు. శ్రీ రాముడి ముద్రికను సమర్పించాడు.

ఈ) కొంగుముడి విప్పి అందులోని దివ్య చూడామణిని హనుమంతునికిచ్చింది.

**2. క్రింది పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 1 × 4 = 4 మా

అనగ నగ రాగ మతిశయిల్లుచునుండు
తినగ తినగ వేము తీయనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ

**3. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి , ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 × 1 = 4 మా

గాంధీ మహాత్ముడు పోరు బందరులో జన్మించాడు. అక్కడ అతని బాల్యంలో చదువు ఏ మాత్రమూ సాగలేదు. అతని తండ్రి పోరుబందరు నుండి రాజకోట వచ్చి కొత్త ఉద్యోగంలో చేరాడు. అక్కడ గాంధీ విద్యార్థి జీవితం ప్రారంభం అయింది. అతడు ముందుగా సబర్బను స్కూలులోను, ఆ తరువాత హైస్కూలులోను చేరి చదువుకున్నాడు. విద్యార్థి దశలో అతను ఎక్కువ బిడియంతో ఉండి ఎవరితోను కలిసి మెలిసి ఉండేవాడు కాదు. ఒక నాడు పరీక్షాధికారి అయిదు మాటలు చెప్పి వాటి వర్ణక్రమాన్ని వ్రాయమన్నాడు. వటిలో కెటిల్ అనే మాటను గాంధీ తప్పగా వ్రాశాడు.

ప్రశ్నలు:-

1. గాంధీ ఎక్కడ జన్మించాడు ?
2. అతడు ఏయే స్కూళ్ళల్లో చదువుకున్నాడు ?
3. విద్యార్థి దశలో అతను ఎలా ఉండేవాడు ?
4. అతను పరీక్షలో దేనిని తప్పగా వ్రాశాడు.

**4. ఈ క్రింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4 × 1 = 4 మా

చీరాల,
xxxxxx

మిత్రుడు శ్రీ హర్ష కు,

ఉభయ కుశలోపరి. నీవు రాసిన లేఖ చేరింది. మనం నైతిక విలువలను పాటించాలని రాశావు సంతోషము. భగవంతుడు మానవులు అందరిలోను ఉంటాడు. కాబట్టి మనుషులు అంతా దైవంతో సమానం. ముఖ్యంగా పేదవారికి, మనకు ఉన్నంతలో దానం చేయాలి. మన తరగతిలోని పేదవారికి పుస్తకాలు, పెన్నులు, నోట్సులు దానం చేయ్యాలి. పరీక్ష ఫీజులు కట్టడానికి వారికి డబ్బు సాయం చేయాలి. వైద్య సహాయం

Disclaimer: This Question paper is purely for preparation purpose only. Manabadi.com is no where claiming this to be the Main Examination Paper.

కోసం డబ్బులు అడిగే వారికి తప్పక ఇవ్వాలి.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
మల్లికార్జున.

ప్రశ్నలు:-

5. ఈ లేఖ యొక్క ఉద్దేశ్యం - ఏమిటి ?
6. ఉన్నంత - సంధి విడదీయండి ?
7. పై లేఖ ఎవరు ఎవరికి వ్రాశారు ?
8. పేదలకు ఏయేమి దానం చెయ్యాలి.

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి.** **5 x 2 = 10 మా**

9. హనుమంతుడి పాత్ర స్వభావం రాయండి.
10. నీవు యుద్ధంలో అలసిపోయావు. సేద తీర్చుకునిరా అని రాముడు రావణాసురునితో చెప్పిన మాటలను బట్టి, మీరు ఏమి గ్రహించారు.
11. "కాలి అందెలు మాత్రం మా వదినెగారివే. ఆమెకు నిత్యం పాదాభివందనం చేయడం వల్ల గుర్తుపట్టాను". అని రామునికి లక్ష్మణుడు చెప్పిన మాటను బట్టి, మీరేమి గ్రహించారో తెల్పండి.
12. త్రిజట స్వప్న వృత్తాంతాన్ని తెల్పండి.
13. 'అమ్మా! నువ్వు చెప్పినట్లే చేస్తా" అని కైకేయితో రాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి మీరేమి గ్రహించారు.

**క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **1 x 4 = 4 మా**

14. సీతారామ కళ్యాణమును రాయండి.

(లేదా)

హనుమంతుడు సముద్రమును లంఘించిన విధము వ్రాయండి.

**2 x 4 = 8 మా**

15. చిన్నయ సూరి కథను చెప్పే విధానాన్ని రచయిత రచనా విధానాన్ని ప్రశంసిస్తూ మీ గ్రంథాలయంలో చిన్నయసూరి రచనలు పెట్టవలసిన అవసరాన్ని వివరిస్తూ మీ ప్రధానోపాధ్యాయునికి లేఖ వ్రాయండి.

(లేదా)

విద్యాలయం ఆవరణ ఎలా ఉందో పాఠంలో వర్ణించిన విధానం చదివారు కదా ! దీని ఆధారంగా, మీరు మీ పాఠశాల గురించి లేదా ఒక పర్యాటక క్షేత్రం గురించి వర్ణించి రాయండి.

16. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ వారిని గౌరవించాలని తెలుపుతూ ఒక కరపత్రం రాయండి.

(లేదా)

స్వచ్ఛ భారత్ ఆవశ్యకతను తెలియచేస్తూ ఒక వ్యాసం రాయండి.

**III. భాషాంశాలు : కింది లఘు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **3 x 2 = 6 మా**

19. ఆరునూరైనా నేను అనుకున్న పని అయ్యేవరకు నిద్రపోను. ఆరునూరైనా జాతీయాన్ని వివరించి సొంతవాక్యం రాయండి.
20. చూసి రమ్మంటే కాల్చి రావటం - జాతీయాన్ని వివరించి సొంతవాక్యం రాయండి.
21. ఉదూద్ తుఫాన్ వల్ల విశాఖపట్టణంలో అంతా అతలాకుతలం అయ్యారు. పై వాక్యంలో జాతీయాన్ని గుర్తించి దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తామో రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి.** **12 x 1/2 = 6 మా**

22. "చంపకవతియను పట్టణము గలదు". (సరైన ఆధునికి వచనాన్ని గుర్తించి రాయండి)

అ) చంపకవతి అను ఊరు కలదు

ఆ) చంపకవతి అనే పట్టణం కలదు

Disclaimer: This Question paper is purely for preparation purpose only. Manabadi.com is no where claiming this to be the Main Examination Paper.

ఇ) చంపకవతి అనే పురము కలదు

23. వృద్ధుడు ఆశ్రమమును కట్టించెను. (ఆధునిక వచనంలో రాయండి)

24. అ) బద్దెన సుమతీ శతకం రచించాడు

ఆ) సుమతీ శతకం బద్దెనచే రచించపబడెను

ఇ) బద్దెనచే సుమతీ శతకం చెప్పబడెను

(పై వాక్యాలలో సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి)

25. "వర్షాలు బావులను నింపాయి." (ఈ వాక్యం కర్మణి వాక్యం గా మారినపుడు జరిగే మార్పును ఖాళీలో పూరించండి.)

వర్షాలు .............. బావులు నింపబడ్డాయి.

26. తనకు కోపమెక్కువని వ్యాసుకు పలికాడు. (ప్రత్యక్ష కథనంలో రాయండి)

27. "నాకు చిత్రమంటే ఇష్టం" అని రాము అన్నాడు. - పరోక్ష కథనాన్ని గుర్తించండి.

అ) చిత్రమంటే ఇష్టమని రాము అన్నాడు

ఆ) తనకు చిత్రమంటే ఇష్టమని రాము అన్నాడు

ఇ) అతనికి చిత్రమంటే ఇష్టమని రాము చెప్పాడు

28. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

వెళ్ళి, వచ్చి, తీసి, తినక

29. మూర్ఖులతో స్నేహం మంచిది. (ఖాళీలో సరైన వ్యతిరేకార్థక క్రియను గుర్తించి రాయండి.

మూర్ఖులతో స్నేహం .................................................... (మంచిది కాదు / మంచిదే)

30. క్రింది క్రియా పదాలలో శత్రర్థక క్రియను గుర్తించి రాయండి.

తిని, తినక, తింటే, తింటూ

31. (మేము బాగా చదువుతున్నాము) పిల్లలు బాగా చదువుతున్నారు. (ఈ వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి రాయండి)

అ) సంయుక్త వాక్యం ఆ) సంశ్లిష్ట వాక్యం ఇ) సామాన్య వాక్యం

32. సన్యాసి వింటూ చూస్తున్నాడు. (ఇది ఏ వాక్యమో గుర్తించండి)

33. మీరు అల్లరి చేయవద్దు .................. ఇటువంటి వాక్యాలను ........................ వాక్యాలు అంటారు.

Disclaimer: This Question paper is purely for preparation purpose only. Manabadi.com is no where claiming this to be the Main Examination Paper.